

# ఎల్లో సింగం

YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 247 | పేజీలు 12 | వేల 4/- | ఆదివారం 24 ఆగష్టు 2025




## ఆంధ్రకేసరి సీఎం చంద్రబాబు ఘన నివాళి

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా, సీఎం చంద్రబాబు నాయుడు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచిన మహానాయకుడైన ప్రకాశం పంతులు స్ఫూర్తిగా నిలుస్తున్నారని సీఎం పేర్కొన్నారు.

## నేడు(24.08.2025) సీఎం చంద్రబాబు పర్యటన వివరాలు

నేటి ఉదయం 10:30కి గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలోని నివాసం సమీప హెలిపాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి, 11:30కి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

అక్కడి నుంచి రోడ్డుమార్గంలో సీపీఐ కార్యాలయం మఖ్దూమ్ భవన్, హిమాయత్‌నగర్‌కు చేరుకుని, 11:50 నుండి 12:05 వరకు ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డికి పుష్పాంజలి ఘటిస్తారు.

తర్వాత 12:05కి మఖ్దూమ్ భవన్ నుంచి బయలుదేరి, 12:20కి జూబ్లీహిల్స్ రోడ్ నెం.65లోని నివాసానికి చేరుకుంటారు. అనంతర కార్యక్రమాలు తరువాత ప్రకటించనున్నట్టు సమాచారం.

# మున్సిపల్ కార్మికులకు రూ.కోటి బీమా

- 55,686 మున్సిపల్ కార్మికులకు కొత్త బీమా పథకం
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ. 20 లక్షల ప్రమాద బీమా
- పరిశుభ్రతా బాధ్యత అందరిది: సీఎం పిలుపు
- అక్టోబర్ 2 నాటికి చెత్తరహిత మున్సిపాలిటీలు లక్ష్యం
- వైసీపీ తప్పుడు ప్రచారాలు.. ప్రజలు మోసపోవద్దు
- అర్హులందరికీ పింఛన్లు: సీఎం స్పష్టం
- స్త్రీ శక్తికి పథకం.. లక్షలాది మందికి లాభం
- చెత్త నుండి సంపద.. మున్సిపాలిటీలకు నూతన ఆలోచన
- విష ప్రచారాలపై ప్రజలకే స్పష్టత ఇవ్వాలి: చంద్రబాబు
- పెద్దాపురంలో రూ. 330 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



*రాష్ట్రాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఆదివారం, సెలవులే లేకుండా కష్టపడే మున్సిపల్ కార్మికులకు ఇప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచిన బీమా రక్షణ పథకం నూతన ఆర్థిక భద్రతను కలిగించనుంది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినా, శాశ్వత వైకల్యం వచ్చినా కుటుంబానికి కోటి రూపాయల భరోసా... అదీ ఈ పాలనలోనే సాధ్యమైంది. ఇది కేవలం బీమా పథకం కాదు – కార్మికుల జీవితం పట్ల ప్రభుత్వ దృఢ నిబద్ధతకు ప్రతీక. చంద్రబాబు సారథ్యంలో కార్మికుల జీవితాల్లోకి వెలుగు వెలుగుతుంది!*

# కార్మికుల సంక్షేమానికి చంద్రబాబు గిఫ్ట్



- యాక్సిస్ బ్యాంక్‌తో చేతులు కలిపిన రాష్ట్ర ప్రభుత్వం
- 55,686 మందికి బీమా లబ్ధి.. తక్కువ ప్రీమియంతో భారీ కవరేజ్
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, శాశ్వత ఉద్యోగులందరికీ వర్తింపు
- రూ. 1 కోటి వరకూ బీమా కవరేజ్
- జీరో బ్యాలెన్స్ అకౌంట్లతో అదనంగా రూ. 15 లక్షల బీమా
- మున్సిపల్ కార్మికుల కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

# సూపర్ హిట్ పాలనకు సంస్థాగత బలం

- పార్టీ స్థాయిని పెంచేలా 34 కమిటీలతో టీడీపీ దూకుడు
- 54 సాధికార సమితులతో సామాజిక సమతుల్యతకు కట్టుబాటు
- పార్టీకి పునర్వ్యవస్థీకరణే శక్తి మూలం
- వైసీపీ తప్పుడు ప్రచారాలను ఖండించిన చంద్రబాబు
- అనంతపురంలో సెప్టెంబర్ 6న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ ఘనంగా
- వైసీపీ ప్రతిపక్షం కాదు... విషవృక్షం చంద్రబాబు ధ్వజం
- కౌంటర్ పాలిటిక్స్‌కు శ్రీకారం - పార్టీ కమిటీలతో కదులుతున్న టీడీపీ
- పార్లమెంట్ కమిటీల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు సమీక్ష



ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# విజయం కోసం మత్తుకు వీడ్కోలు!

- మత్తు పదార్థాలపై విద్యార్థులకు 'ప్రజానాడి' అవగాహన

# మున్సిపల్ కార్మికులకు రూ.కోటి బీమా

- 55,686 మున్సిపల్ కార్మికులకు కొత్త బీమా పథకం
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ. 20 లక్షల ప్రమాద బీమా
- పరిశుభ్రతా బాధ్యత అందరిది: సీఎం పిలుపు
- అక్టోబర్ 2 నాటికి చెత్తరహిత మున్సిపాలిటీలు లక్ష్యం
- వైసీపీ తప్పుడు ప్రచారాలు.. ప్రజలు మోసపోవద్దు
- అర్హులందరికీ పింఛన్లు: సీఎం స్పష్టం
- స్త్రీ శక్తికి పథకం.. లక్షలాది మందికి లాభం
- చెత్త నుండి సంపద.. మున్సిపాలిటీలకు నూతన ఆలోచన
- విష ప్రచారాలపై ప్రజలకే స్పష్టత ఇవ్వాలి: చంద్రబాబు
- పెద్దాపురంలో రూ. 330 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**పెద్దాపురం, ఆగస్ట్ 23(ఎల్లో సింగం):** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి ఆరోగ్యాలను పణంగా పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పని చేస్తున్న 55,686 మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మరణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20 లక్షల చొప్పున వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామని అన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా వారి పిల్లలకు రూ. 8 లక్షల వరకు విద్యా సాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

### పరిసరాల శుభ్రత... అందరి బాధ్యత

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందే కానీ చెత్తను తొలగించలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతో రాష్ట్రాన్ని చెత్తమయం చేశారు. అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నూటికి నూరు శాతం చెత్తను తొలగిస్తాం. గ్రామాలు, పట్టణాలే కాదు.. మన ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. మంచి మనసున్న వ్యక్తులు ఉండే తూర్పుగోదావరి జిల్లాలో కూడా గడిచిన ఐదేళ్లలో రౌడీయిజం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం. చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### పెట్టుబడులు తెస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు

వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. 'మేము ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే వైసీపీ విషం చిమ్ముతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి మాపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో ముందుకెళ్తున్నాం. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ... ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రయాణం చేస్తున్నాం. దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తుంటే రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకి సృష్టిస్తున్నారు.' అని ధ్వజమెత్తారు. వైసీపీ చేసిన అత్యంత విష ప్రచారాలైన పది అంశాలను సీఎం వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

1. వివేకా హత్య కేసు... 'బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ... అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా?'
2. కోడి కత్తి డ్రామా 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరే చూశారు. దీన్ని మిస్టరీగా మార్చారు.'
3. గులకరాయి డ్రామా 'సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.'
4. డయాఫ్రమ్ వాల్ 'అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై... ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.'
5. పింఛన్ల నిలిపివేత '2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. అక్కడికి రా.. ఇక్కడికి రా.. అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను ఎర్రటి ఎండలో తిప్పారు. 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.'
6. సింగయ్య మృతి '2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు. వీడియో బయటిక వచ్చాక.. సింగయ్య భార్యను ప్రలోభపెట్టి... అంబులెన్సులో చంపేశారని మన పైనే విమర్శలు చేయించారంటే వాళ్లు ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.'
7. వీడియో మార్ఫింగ్ 'జనం తన కోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.'
8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ 'రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు... విష ప్రచారంలో వైసీపీ మునిగింది. రాజకీయంగాను పూర్తిగా మునిగిపోతుంది.'
9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు 'తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.'
10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు 'ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే... 4 లక్షల పింఛన్లు తీసేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అనర్హులకు ఫించన్లు ఇచ్చి.. అర్హులను వైసీపీ పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం అలా చేయదు. అనర్హులను పక్కన పెడుతుంది.. అర్హులకు పింఛన్లు ఇస్తుంది.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఏపీలో బొమ్మాళీ భూతం...

ఈ సందర్భంగా అరుంధతి సినిమా గుర్తుందా అంటూ ముఖ్యమంత్రి సభికులను అడిగారు. సభికుల నుంచి వదల బొమ్మాళీ అంటూ సమాధానం వచ్చింది. దీంతో మీరే ఆ విషయం చెప్పండంటూ ముఖ్యమంత్రి సభికులకే మైక్ ఇచ్చారు. వదల బొమ్మాళీ.. వదల అంటూ అరుంధతి సినిమాలో పశుపతి పాత్రధారి చెప్పిన డైలాగును సభికులు చెప్పడం ఆసక్తిని రేకెత్తించింది. అలాంటి భూతం మళ్లీ దుష్ప్రచారం చేస్తూ వస్తోందని.. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సీఎం చెప్పారు. పెళ్లి చేయాలంటే అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూస్తాం.. ఏదైనా ఊరిలో పరిస్థితులు సరిగా లేకుంటే ఆ ఊరిలో ఉండేవారికి పిల్లను ఇచ్చేందుకు వెనుకాడతాం.. అలాగే ఓటు వేసేటప్పుడు కూడా మంచి, చెడు ఆలోచించి ఓటేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

మనది విజన్ రాజకీయం...వైసీపీది క్రిమినల్ రాజకీయం

ఈ క్రమంలో వైసీపీ తీరును ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. 'వైసీపీ చేసేవన్నీ నీచ రాజకీయాలే. మనది అభివృద్ధి రాజకీయం. వైసీపీది రాష్ట్రానికి అనర్థం రాజకీయం. మనది సంక్షేమ రాజకీయం... వాళ్లది సంక్షోభ రాజకీయం. మనది విజన్ రాజకీయం అయితే వైసీపీది క్రిమినల్ రాజకీయం. తప్పుడు పోస్టు సోషల్ మీడియాలో పెట్టడం, దాన్ని తీసుకుని సాక్షి, ఇతర బ్లూ మీడియా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయం. ఇలాంటి రాజకీయాలు, ఇలాంటి రాజకీయ పార్టీలు మనకు అవసరం లేదు. నా రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి రాజకీయ పార్టీని చూడలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా సొంత టీవీ ఛానల్, పేపర్ ఉన్నాయా..? తప్పుడు వార్తలు వేయడానికి పేపర్, టీవీ పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. మహిళలపై ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాకపోవడంతో బయట తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ విషవృక్షం లాంటి పార్టీ. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయాల్లో మనుగడ సాధించలేరని వారు గుర్తుంచుకోవాలి. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సలిజంపై పోరాడాను, సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశారు. నా దగ్గర వారి ఆటలు తరవాయి 3లో..

# మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా

2వ పేజీ తరువాయి..

సాగనివ్వను' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**దోమలపై దండయాత్ర అంటే ఎగతాళి చేశారు**

వర్షాలకు సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని సీఎం చెప్పారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా ముప్పు తలెత్తుతోందని అన్నారు. 'లక్షల రూపాయిలు వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తోంది. నేను 2014-19లో దోమలపై యుద్ధం అంటే నన్ను ఎగతాళి చేశారు. కానీ గత ప్రభుత్వం ప్రజారోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం వహించింది. కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేదు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే దీర్ఘకాల ప్రయోజనాలు ఉండవు. సంపద సృష్టితోనే సంక్షేమం సాధ్యమవుతుంది. సాధ్యమా అని అనుకున్న సూపర్ సిక్స్ హామీలు సాధ్యం చేసి చూపించాం. అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నాం. బీజేపీ, జనసేనతో కలిసి ఓవైపు రాష్ట్ర పునర్నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్నాం. ఆగస్టు 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశాం. ప్రతి నెలా 63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. ఆగస్టు 2వ అన్నదాత సుఖీభవకు శ్రీకారం చుట్టి మొదట విడతగా రూ.7,000 ఖాతాల్లో వేశాం. ఈ నెల 7వ తేదీన నేతన్నలకు అండగా నిలిచేలా... మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. త్వరలో నేతన్న భరోసా పేరుతో ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు ఇస్తామని ప్రకటించాం. నాయీ బ్రాహ్మణలకు లబ్ది చేకూరేలా... సెలూన్లకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రారంభించాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**స్త్రీ శక్తి సూపర్ హిట్**

ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టామని, ఉచిత బస్సు అంటే కొందరు ఎగతాళి చేశారని ముఖ్యమంత్రి అన్నారు. అయినప్పటికీ ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. 'ఇప్పటివరకూ కోటి మంది మహిళలు ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేశారు. 19వ తేదీన నాకెంతో ఇష్టమైన పీ4ను క్షేత్ర స్థాయిలో అమలును ప్రారంభించాం. 21వ తేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదని పని చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి**

పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తన నియోజకవర్గం కోసం ఏది అడిగినా కాదనకుండా చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా చెప్పాలంటే అడిగిన దానికంటే ఎక్కువే చేస్తానని అన్నారు. 'పెద్దాపురం, సామర్లకోటలో ఇంటింటికీ కుళాయి కోసం రూ. 75 కోట్లు వ్యయం అవుతుందని చెప్పారు. అమృత పథకం కింద నిధులు మంజూరు చేసి రెండేళ్లలో పూర్తి చేస్తాం. పెద్దాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతో పాటు డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తాం. పెద్దాపురంలో 15 మెగావాట్ల సామర్థ్యంతో రూ. 330 కోట్లతో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. దీన్ని 18 నెలల్లో పూర్తి చేస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, కాకినాడ ఎంపీ ఉదయ్, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభి, మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.










స్వర్ణాంధ్ర-
స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో
భాగంగా కాకినాడ జిల్లా పెద్దాపురంలో
జరిగిన సభలో సీఎం చంద్రబాబు నాయుడు
పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మెడికల్ విద్యార్థులు,
ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన స్వచ్ఛతా
ర్యాలీలో పాల్గొన్న సీఎం, పారిశుధ్య నిర్వహణలో
భాగంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్లను
పరిశీలించారు. వీటి ఉపయోగాలు, నిర్మాణ విధానం
గురించి కార్మికులను ప్రశ్నించి మెచ్చుకున్నారు.
"పరిశుభ్రత అంటే కేవలం చెత్త తొలగించడం
కాదు, భవిష్యత్ జన్మించేటటువంటి
మార్గం" అని సీఎం
పేర్కొన్నారు.












# కార్మికుల సంక్షేమానికి చంద్రబాబు గిఫ్ట్

- యాక్సిస్ బ్యాంక్‌తో చేతులు కలిపిన రాష్ట్ర ప్రభుత్వం
- 55,686 మందికి బీమా లబ్ధి.. తక్కువ ప్రీమియంతో భారీ కవరేజ్
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, శాశ్వత ఉద్యోగులందరికీ వర్తింపు
- రూ. 1 కోటి వరకూ బీమా కవరేజ్
- జీరో బ్యాలెన్స్ అకౌంట్లతో అదనంగా రూ. 15 లక్షల భీమా
- మున్సిపల్ కార్మికుల కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**పెద్దాపురం, ఆగస్టు 23(ఎల్లో సింగం):**

మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలకు సంక్షేమం, భద్రత అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను లాంఛనంగా ప్రారంభించారు. పట్టణాభివృద్ధి శాఖ-ఆక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా ఈ స్కీంను అమలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇప్పటికే మున్సిపల్ కార్మికుల శాలరీ ప్యాకేజ్ ఖాతాలు ప్రారంభించారు. ఈ కొత్త ఆర్థిక సదుపాయం ద్వారా మున్సిపల్ కార్మికులకు గణనీయమైన భరోసా లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో మొత్తం 55,686 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఈ స్కీం ద్వారా వీరందరికీ ఈ బీమా సదుపాయం లభించనుంది. వీరిలో 39,170 మంది పబ్లిక్ హెల్త్ విభాగంలో ఉండగా, 16,516 మంది ఇతర విభాగాల్లో పనిచేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారందరికీ ఈ పథకం వర్తించనుంది.

ఇప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో కుటుంబీకులకు ఎక్స్-గ్రేషియా రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇచ్చే విధానం అమలులో ఉంది. ఇప్పుడు ఆక్సిస్ బ్యాంక్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు ఒక రూ. 1 కోటి వరకు ప్రమాద బీమా, పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇరవై లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. అంతేకాకుండా ప్రమాద మరణం జరిగితే పిల్లల చదువు కోసం గరిష్టంగా రూ. 8 లక్షల వరకు విద్యా సహాయం అందించనుంది.

దీంతో పాటు తక్కువ ప్రీమియం ద్వారా ఆరోగ్య బీమా అందుబాటులో ఉంది. కుటుంబ సభ్యులతో కలిపి మొత్తంగా రూ. 33 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుంది. ఇదే కాకుండా మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులు మరో జీరో బ్యాలెన్స్ అకౌంట్ తెరిస్తే వారికి రూ.15 లక్షల మేర ప్రమాద బీమా కూడా అందుబాటులోకి వస్తుంది. ఈ పథకం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మున్సిపల్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సూపర్ హిట్ పాలనకు సంస్థాగత బలం

- పార్టీ స్థాయిని పెంచేలా 34 కమిటీలతో టీడీపీ దూకుడు
- 54 సాధికార సమితులతో సామాజిక సమతుల్యతకు కట్టుబాటు
- పార్టీకి పునర్‌వ్యవస్థీకరణే శక్తి మూలం
- వైసీపీ తప్పుడు ప్రచారాలను ఖండించిన చంద్రబాబు
- అనంతపురంలో సెప్టెంబర్ 6న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ
- వైసీపీ ప్రతిపక్షం కాదు... విషవృక్షం: చంద్రబాబు ధ్వజం
- కౌంటర్ పాలిటిక్స్‌కు శ్రీకారం - పార్టీ కమిటీలతో కదులుతున్న టీడీపీ
- పార్లమెంట్ కమిటీల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి, ఆగస్టు 23(ఎల్లో సింగం):**

తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకొని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ పార్లమెంట్ కమిటీల ఏర్పాటుపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించబడింది. సమావేశానికి పార్టీకి చెందిన 75 మంది ప్రముఖ నేతలు హాజరయ్యారు.

పార్టీ శక్తిని గరిష్ఠంగా వినియోగించేందుకు, పార్లమెంట్ స్థాయిలో మొత్తం 34 కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి కమిటీలో ఒక అధ్యక్షుడు, ఏడుగురు ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు ఉంటారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో, మొత్తం 54 సాధికార సమితుల ఏర్పాటును కూడా చర్చించారు. ఈ అంశాలపై స్పష్టత తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొన్నామని, గత ప్రభుత్వం పాలన వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడంతో తీవ్ర సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలిపారు. అయినా పరిస్థితులకు తగిన విధంగా స్పందించి, సంక్షేమం, అభివృద్ధిని ఒకేసారి ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

“సూపర్ సిక్స్ అని చెప్పాం. ఇప్పుడు సూపర్ హిట్ చేశాం. మానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో చాలా వరకు నెరవేర్చాం. సంక్షేమ పథకాలు సకాలంలో అమలవుతున్నాయి. దీనివల్ల ప్రజల నుంచి అనూహ్యంగా మంచి స్పందన వస్తోంది,” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఏడాదిలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ప్రతి వర్గానికీ ఏదో ఒక లబ్దిని అందించామని తెలిపారు.

వైసీపీ వ్యవహార శైలిని తీవ్రంగా ఎద్దేవా చేసిన చంద్రబాబు, “వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలతో నిత్యం ప్రజలను మభ్యపెడుతోంది. ప్రజల సమస్యలు, ప్రజల ప్రయోజనాలు వారికి ప్రాధాన్యం కాదు. వాళ్లకు కావాల్సింది రాద్ధాంతం. అసత్యాలపై నడిచే రాజకీయమే వారి ధ్యేయం,” అని విమర్శించారు. అమరావతి మునిగిపోయిందని, ప్రకాశం బ్యారేజ్ గేట్లు కొట్టుకుపోయాయన్న వార్తలు పూర్తిగా నిరాధారమని అన్నారు. సింగయ్య హత్యను కూడా ప్రభుత్వంపై మోపాలని ప్రయత్నించడం వారి చిల్లర రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

అర్హుల పింఛన్లు తొలగించలేదు అయినా, వైసీపీ లక్షల సంఖ్యలో తొలగించినట్టు తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. వైసీపీని ప్రతిపక్షం కాదు, ఒక విష వృక్షంగా అభివర్ణించారు. “తప్పుడు ప్రచారాలను ప్రజల ముందు ఖండించాలి. మౌనంగా ఉండటం తప్పు. మనం చేస్తున్న మంచి పనులపై ప్రజలకు నిత్యం వివరించాలి,” అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు సెప్టెంబర్ 6న అనంతపురంలో “సూపర్ సిక్స్ – సూపర్ హిట్” అనే భారీ ప్రజా సమావేశాన్ని నిర్వహించాలని నేతలకు సూచించారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను మరింత పెంచేందుకు నాయకులు నేరుగా ప్రజల మధ్యకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి కింద స్థాయి నుంచి పై స్థాయికి దాకా నిర్మాణాత్మకంగా పనులు చేపడుతున్నామని వెల్లడించారు.

చివరగా, పార్లమెంట్ కమిటీల నియామకాన్ని అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కమిటీల ఎంపికలో సామాజిక సమతుల్యత పాటించాలనీ, బలహీన నాయకుల స్థానంలో బలమైన నాయకులను ఎంపిక చేయాలనీ సూచించారు. “ప్రభుత్వంలో ఉన్నాం కదా అని అలసత్వం తగదు. పార్టీ కమిటీలు యాక్టివ్‌గా, ప్రభావవంతంగా పనిచేయాలి,” అని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైసీపీ అరాచక పాలన బాధితుల గళం

- న్యాయం కోసం టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితులు వినతులు
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నేతలు గండి బాబ్జీ, కుప్పం రాజశేఖర్




**మంగళగిరి, ఆగష్టు 23(ఎల్లో సింగం)**

బాపట్ల జిల్లా అద్దంకి మండలం కలవకూరు గ్రామానికి చెందిన వికలాంగుడు వై. చిన్న వీరయ్య, 1975లో అప్పటి జిల్లా కలెక్టర్ ద్వారా కేటాయించిన సర్వే నెంబర్ 358లోని ఒక ఎకరం భూమికి దారి ఇవ్వకుండా స్థానికుడు బెజ్జం శ్రీను అడ్డంకులు కలిగిస్తున్నాడని గ్రీవెన్స్ కార్యక్రమంలో విన్నవించుకున్నారు. తన భూమికి దారి చూపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అర్జీని ఏపీ కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, APEWIDC చైర్మన్ కుప్పం రాజశేఖర్ స్వీకరించి, తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రకాశం జిల్లా పామూరు మండలానికి చెందిన షేక్ మస్తాన్ వలి, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐటిడిపి పామూరు టౌన్ కోఆర్డినేటర్‌గా చురుకుగా పనిచేసినందుకు వైసీపీ నాయకులు తనపై దాడి చేసి, రౌడీషీట్ కేసు పెట్టారని ఆరోపించారు. తనపై ఉన్న కేసు ఇప్పటిదాకా తొలగించకుండా ఉంచడాన్ని తప్పుపడుతూ, అదే విధంగా తనకు కూడా న్యాయం చేయాలని కోరారు.

ఒంగోలు పట్టణానికి చెందిన నార్నే వెంకటేశ్వర్లు నాయుడు, నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో రామదూత అనే దొంగ స్వామి ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించాడని ఆరోపిస్తూ, వాటిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని విన్నవించారు. ఈ విషయంపై దర్యాప్తు జరిపించాలని కోరారు.

ఇక చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన పి. శరత్ బాబు, తమ కుటుంబ భూమి సర్వే నెంబర్ 284/5–2లోని రెండు సెంట్లు టి. మనోహర్, టి. రెడ్డమ్మ, టి. రేవంత్ అనే వ్యక్తులు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. తన తల్లి పి. జానకమ్మపై దాడి చేసి, ప్రాణహానికీ బెదిరించినట్లు పేర్కొన్నారు. ఈ చర్యల వెనుక వైసీపీ నేతల మద్దతుందని ఆరోపించారు.

ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని నేతలు గండి బాబ్జీ, కుప్పం రాజశేఖర్ తెలిపారు. అక్రమంగా నమోదైన కేసులను తొలగించేందుకు మరియు ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# విజయం కోసం మత్తుకు వీడ్కోలు!

### - మత్తు పదార్థాలపై విద్యార్థులకు 'ప్రజానాడి' అవగాహన



**మంగళగిరి, ఆగష్టు 23(ఎల్లో సింగం):**

యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై ఉప్పలపాడు, తక్కెళ్ళపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, పెదకాకాని, గుంటూరులో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు : ఎమ్మెల్యేమండలి బుద్ధప్రసాద్

## మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం

**అవనిగడ్డ :ఆగస్టు: 23 బీఏల్ల సింగం న్యూస్**

అవనిగడ్డ: రాష్ట్రంలో యువతకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసిన సందర్భంగా శనివారం అవనిగడ్డ వంతెన సెంటరులో కూటమి నాయకులు, డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండరు, మెగా డీఎస్సీ హామీ ఇచ్చి యువతను జగన్మోహనరెడ్డి నిలువునా మోసం చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వాలలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తొమ్మిది సార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారని గుర్తు చేశారు. ఈసారి కూడా కూటమి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 కుటుంబాలకు వెలుగును ప్రసాదించారనిప్రధానంగా డీఎస్సీ శిక్షణకు రాష్ట్రంలోనే ముఖ్య కేంద్రమైన అవనిగడ్డలో గత ఆరేళ్లుగా నివసిస్తూ ఇక్కడే చిరు ఉద్యోగాలు, పొలం పనులు చేసుకుంటూ కుటుంబాలకు దూరంగా ఉంటూ కఠోర శ్రమతో ఈ మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్, యువత ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం ఐటీ, ఏఐ, క్వాంటం వ్యాలీ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత కృషి చేస్తోందన్నారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం త్వరలో గ్రూప్-1, గ్రూప్-2, మరో మెగా డీఎస్సీ ఇస్తుందని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించనున్న అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన మెగా డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మోర్ల రాంబాబు, నడకుదుటి జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు (చంటి), బండే శ్రీనివాసరావు, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య,




సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ బొప్పన భాను, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, డీసీ వైస్ చైర్మన్లు బచ్చు రఘునాథ ప్రసాద్, పరిశే చలపతి, సొసైటీ చైర్మన్లు గుత్తికొండ వరప్రసాద్, యర్రంశెట్టి సుబ్బారావు, కూటమి నాయకులు గుడివాక శివరావు, సిద్ధినేని అశోక్ నాయుడు, ఘంటసాల కన్నయ్య, పర్చూరి దుర్గాప్రసాద్, కోట రాంబాబు, అడపా శ్రీను, కర్రా సుధాకర్, మండలి రామ్మోహనరావు, కాగిత రామారావు, కొట్టే విజయ్, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), మేడికొండ విజయ్, షేక్ మొగల్ మురాద్ బేగ్, కొల్లూరి వాసు, ముళ్లపూడి శ్రీను, గరికపాటి శ్రీను, చెన్ను బాబూరావు, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గత వైసీపీ ప్రభుత్వ పాలనలో నకిలీ ధ్రువీకరణ పత్రాల ఏరివేతకే రీ వెరిఫికేషన్..

### తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్..

దివ్యాంగుల పింఛన్లపై అపోహలు వద్దు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొంది దివ్యాంగుల పింఛన్ పొందుతున్న అర్హతలేని వారిని గుర్తించి, తొలగించడానికే రీ వెరిఫికేషన్ జాబితా మండల కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని ఇందులో రి వెరిఫికేషన్ లో అర్హత ఉన్న దివ్యాంగులు ఎలాంటి తొలగింపు ఉండదని,అయితే కేవలం నకిలీ ధృవీకరణ పత్రాలు పొందిన వారిని మాత్రమే తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ పేర్కొన్నారు. కావున మండలంలో రీ వెరిఫికేషన్ జాబితాలో వచ్చిన దివ్యాంగులు ఏలాంటి అనుమానాలు, అపోహలకు



గురికాకుండా, బాధపడాల్సిన అవసరం లేదని,రీ వెరిఫికేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు చేయబడుతుందని అన్నారు. మండలాల్లో నకిలీ వైద్య ధ్రువీకరణ పత్రాలు పొంది,వికలాంగుల పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని, ఇలాంటి వారివి మాత్రమే తొలగించ బడతాయని ఆయన తెలిపారు.కావున మండలంలో రి వెరిఫికేషన్ జాబితాలో పేరున్న ఏ దివ్యాంగులు కూడా,ఆందోళన చెందకుండా,మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ధ్రువీకరణ పత్రంతోపాటు,ఆధార్ కార్డు జిరాక్స్,సంబంధిత అధికారులు జారీ చేసిన నోటీస్ ప్రతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేసి, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే సదరం క్యాంపులకు హాజరు కావాల్సి ఉంటుందని, తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ పేర్కొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ

**వాయల్పాడు**

వర్షాకాలం లో వ్యాప్తి చెందు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్త%శీ%గా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా డాక్టర్ జులేఖ బేగం ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ విద్యార్థులు కు సీసనల్ వ్యాధులపై వర్షాకాలం లో పరిశుభ్రత పాటించడం పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా చేతులు, పాదాలు, ఇల్లు, ఆహార పదార్థాలు శుభ్రంగా ఉంచుకోవాలి. కలుషితమైన నీటిని, ఆహారాన్ని నివారించి, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి జబ్బుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రంగా కడుక్కోవడం:ప్రతిసారీ సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. శుభ్రమైన దుస్తులు:తడిసిన దుస్తులు, బూట్లు వెంటనే మార్చుకోవాలి, ఎందుకంటే వాటిలో సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. స్నానం చేయడం:




ఇంటికి రాగానే స్నానం చేయడం ద్వారా శుభ్రతను కాపాడుకోవచ్చు. వెంటనే శుభ్రపరచడం: శరీరంలో తడి ఉన్నప్పుడు వెంటనే ఆరబెట్టుకోవాలి. పరిసరాల పరిశుభ్రత ఇంటిని పొడిగా ఉంచుకోవడం:గాలి సరఫరా బాగా ఉండేలా చూడాలి. కిటికీలు తెరిచి ఉంచడం ద్వారా ఇంట్లో తేమ, దుర్వాసనను తగ్గించవచ్చు. నీటి నిల్వలను తొలగించడం: ఇంట్లో, పరిసరాలలో నీరు నిలిచిపోకుండా చూసుకోవాలి, లేదంటే దోమలు గుడ్లు పెట్టి వ్యాధులు వ్యాపిస్తాయి. అంటువ్యాధుల నివారణ:వర్షం వల్ల నిలిచిన నీటి వల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. నీటి కలుషితం వల్ల టైఫాయిడ్, అతిసారా, కామెర్లు వంటి వ్యాధులు ప్రబల కుండా త్రాగునీరు కాచి చల్లార్చి త్రాగాలని, మరుగుదొడ్లు ఉపయోగం చేసుకోవాలని, సద్ది ఆహార పదార్తలు తినరాదనీ అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ అరుణ, స్టాఫనర్స్ గీత, ఫార్మసి ఆఫీసర్ కరుణ, ఏ. ఎన్. ఎమ్. అరుణ, హెల్త్ అసిస్టెంట్ వలి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా పై అవగాహన కార్యక్రమం

### ఎమ్. ఎల్.హెచ్.పి. డి. సౌజన్య



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

పుట్టూరు గ్రామ సచివాలయం, పార్వతీపురం మండలం నేచర్ స్వచ్ఛంద సంస్థ మరియు యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కార్యక్రమం పుట్టూరు గ్రామ సచివాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సర్పంచ్ జి. సతీష్ కుమార్ మాట్లాడుతూ %-% "సికిల్ సెల్ అనీమియా ఓ జన్యుపరమైన వ్యాధి. దీన్ని ప్రారంభ దశలో గుర్తించి, నిర్ధారిత మార్గదర్శకాల ప్రకారం మందులు వాడితే దీన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.'సికిల్ సెల్ అనీమియా ఓ జన్యుపరమైన వ్యాధి. దీన్ని ప్రారంభ దశలో గుర్తించి, నిర్ధారిత మార్గదర్శకాల ప్రకారం మందులు వాడితే దీన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. ప్రభుత్వం గ్రామస్థాయిలో రక్తపరీక్షలు, వైద్య సలహాలు, మందుల పంపిణీ వంటి చర్యలు చేపడుతోంది. గ్రామ ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.యమ్. యల్. హెచ్. పి. డి.సౌజన్య మాట్లాడుతూ %-% "ఆరోగ్యం పై గ్రామస్థాయిలో చైతన్యం అవసరం. అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎంలు అందరూ సమన్వయంతో పనిచేయాలి. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఆరోగ్యపరమైన కార్యక్రమాలు ఫలవంతం అవుతాయి" అని తెలిపారు.యమ్. యల్. హెచ్. పి. డి.సౌజన్య మాట్లాడుతూ %-% "ఆరోగ్యం పై గ్రామస్థాయిలో చైతన్యం అవసరం. అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎంలు అందరూ సమన్వయంతో పనిచేయాలి. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఆరోగ్యపరమైన కార్యక్రమాలు ఫలవంతం అవుతాయి" అని తెలిపారు.సెక్రెటరీ బి. నరేంద్ర మాట్లాడుతూ %-% "నేచర్, యూనిసెఫ్ చేస్తున్న ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఎంతో ప్రాశస్త్యమైంది. గ్రామస్థాయిలో దీని ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలి" అన్నారు.నేచర్ అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం. ప్రసాద్ %-% "సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాలు, పరీక్షలు, నివారణ, నివారణాత్మక చిట్కాలపై శిక్షణ ఇచ్చాము. ఆశ, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎంలు తదితర సిబ్బంది గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి" అని తెలిపారు.కార్యక్రమంలో నేచర్ టీం కల్చరల్ కోఆర్డినేటర్ బి. కృష్ణబాబు, సంతోష్, బుజ్జి, సుమిత్ర, సునీల్, కే. బంగారుబాబు, కిషోర బాలికలు, ఆశ, ఏ.యన్. యమ్.అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ పి. ఆర్. ఐ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచిత వైద్యబీమా అమలుపై కేంద్రం తక్షణమే దృష్టి పెట్టాలి : ప్రత్తిపాటి

## అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారులకోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి











పుట్టుకతో వివిధ అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉచిత విద్యతో పాటు.. వైద్యసేవల్ని అందిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల కృషికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. పట్టణంలోని 7వ వార్డులో మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ స్కూల్లో దివ్యాంగ చిన్నారుల కోసం పాఠశాలవిద్యాశాఖ, సమగ్ర శాఖ సహిత విద్యావిధానంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేకవైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి విద్యార్థులు, ప్రజలు, వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.

**ప్రజలు కోరుకునేది నాణ్యమైన విద్య.. వైద్యమే**

కేంద్రప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడేలా, వారికి దేశంలో ఎక్కడైనా మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించేలా ఉచిత వైద్యబీమాను అమలుచేయాలని ప్రత్తిపాటి పునరుద్ఘాటించారు. రాష్ట్రాలను సంప్రదించి, వీలైనంత త్వరగా కేంద్రప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకోవడం వల్ల దేశంలో 80శాతం వరకు ఉన్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరగుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రజలు తమకు సకాలంలో నాణ్యమైన వైద్యసేవలు, ఉచితంగా లభించడాన్నే ఎంతో ఇష్టపడతారని, అలానే తమ పిల్లలకు మెరుగైన విద్యకూడా లభించాలని ఆశపడతారని ప్రత్తిపాటి చెప్పారు. అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారుల ఆరోగ్యరక్షణకోసం తనవంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారుల ఆరోగ్యరక్షణకోసం తనవంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాననిఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. చిన్నారుల ఆలనాపాలనా చూసే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే, వెంటనే స్పందించి ప్రభుత్వపరంగా అండగా నిలుస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**చిన్నారులకు వైద్యసేవలు అందిస్తున్న వైద్యబృందాన్ని అభినందిస్తున్నాను**

పుట్టుకతోనే అంగవైకల్య సమస్యలతో బాధపడే చిన్నారుల ఆరోగ్య రక్షణార్థం కేంద్రప్రభుత్వం వారికి అందిస్తున్న వైద్యసేవలు నిజంగా చాలా బాగున్నాయన్న ప్రత్తిపాటి, చిన్నారులకు వైద్యసేవలు అందించడం కోసం ఢిల్లీ నుంచి వచ్చిన వైద్యబృందానికి అభినందనలు తెలియచేశారు. కొందరు వైద్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. వారి ఆలోచనలు పంచుకొని, వారి సేవల్ని ప్రత్యేకంగా కొనియాడారు. అధికారులు ప్రజలకు అర్థమయ్యేలా తమసేవలకు సంబంధించిన విభాగాలు, పథకాలకు పేర్లు పెట్టాలని, అప్పుడే అవి త్వరగా ప్రచారంలోకి వచ్చి జనానికి త్వరగా అర్థమవుతాయని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అధికారులకు సూచించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి,కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, జనసేన నాయకులు పెంట్యాల బాలాజీ, వార్డు కౌన్సిలర్ చెవిటిగంటి పార్వతీ, వార్డు నాయకులు షేక్ బాజీ, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు భూమి సాగు పట్టాలు ఇవ్వాలని ధర్నా...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....




మెంటాడ మండలంలో దళితులు, గిరిజనులు సాగు చేస్తున్న పోడు, అటవీ భూములకు సాగు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివా స్, రాకోటి రాములు డిమాండ్ చేశారు. సాగు పట్టాలివ్వాలని కోరుతూ శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివా సీ గిరిజన సంఘం ఆధ్వ ర్యంలో బొబ్బిలి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈసంద ర్భంగా వారు మాట్లాడు తూ తరతరాలుగా రిజ ర్వ్ ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇప్పటికీ ఇవ్వలేదని, గిరిజనులు సాగు చేస్తు న్న ఫారెస్ట్ భూమిని జి రాయితీగా చూపించి బండారు సంజీవరావు రిజిస్ట్రేషన్ చేసుకుని పట్టాదారు పాసు బుక్ పొందారని చెప్పారు. గిరిజనులు సాగు చేస్తు న్న భూమి రిజర్వ్ ఫారె స్ట్ భూమి అని రెవెన్యూ అధికారులు నిర్ధారణ చేసిన ఎందుకు రిజిస్ట్రే షన్ రద్దు చేసి పేదలకు ఇవ్వడం లేదని ప్రశ్నిం చారు.ఆగూరు రెవిన్యూ లో సుమారు 57 ఎకరా ల భూమి రిజర్వ్ ఫారెస్ట్ లో ఉంది అది గిరిజన గ్రామాలైన సంఘం గుడ్డి వలస, ఎర్రగడ్డవలస, పనుకువాణివలస, సెడ గంవలస గ్రామాల 80 కుటుంబాలు సాగు చేసి జీడి తోటలు వేసుకుని జీవనం సాగు చేస్తూ ఫ ల సాయం కూడా పొం దుతున్నారన్నారు.అనే క సంవత్సరాలుగా పట్టా లు కావాలని తిరుగుతు న్న గిరిజనులకు నిరాశే అటవీ హక్కుల చట్టం ద్వారా హక్కు పొందలేక పోతున్నారన్నారు. తక్షణమే నకిలీ పత్రాలు రద్దు చేయాలని ఆర్డీవో రామ్మోహన్ రావు ను కోరారు. మెంటాడ మం డలంలో సుమారుగా 1000 కుటుంబాల వా రు సాగు చేస్తున్న భూ ములను అధికారులు సర్వే చేసారని,దీనిలో ద ళిత,గిరిజన పేదలు ఉ న్నారన్నారు.తక్షణమే పట్టాలు ఇవ్వాలని డి మాండ్ చేశారు. అసైన్డ్ కమిటీ వేసి పట్టాలివ్వా లని పాలకులను కోరా రు. ప్రభుత్వాలు పేదల కు అండగా ఉండకుండా కార్పొరేట్లకు, భూస్వా ములకు అండగా ఉం టున్నారని విమర్శించా రు. పేదల సాగు చేస్తున్న భూములను కారు చౌక గా అప్పగిస్తున్నారన్నా రు. తరతరాలుగా సాగు చేస్తున్న పేదలకు పట్టాలి యకుండా తాత్సారం చే స్తూ అన్యాయం చేస్తు న్నారన్నారు.దీనికి తోడు అక్రమాలకు పాల్పడిన భూములు కబ్జా చేసిన వారికి ఎటువంటి శిక్షలు కూడా వేయటం లేదు అందుకనే మన భూము లు లాక్కోవడానికి కుట్ర లు జరుగుతున్నదన్నా రు. పేదలు ఐక్యంగా పోరాడుతూ భూములు కాపాడుకోవాలని, భూమిపై హక్కులు సాధించాలన్నారు. ఆత్మగౌరవంతో జీవించా లంటే పోరాటమే మార్గ మని, పోరాట బాటలో నడవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కానీ యెడల భవిష్యత్తు లో పెద్ద ఎత్తున పోరా టాలకు సంసిద్ధం కావా ల్సిన అవసరం ఉన్నద ని తెలిపారు.ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపా లం సీఐటీయు నాయకు లు బి శ్రీను, మెంటాడ మండల గిరిజన సం ఘం నాయకులు పెదరా ము అప్పారావు, సన్యా సమ్మ, గౌరమ్మ, వీరమ్మ గౌరీశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు..

# వి బి ఆర్ కు వినాయక చవితి ఉత్సవ మహోత్సవ ఆహ్వానం





నెల్లూరు నగరం ఆగస్టు 23

ఈనెల 27న వినాయక చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మైపాడు గేట్ సెంటర్ మూడు, ఐదు డివిజన్లకు చెందిన మిత్రమండలి, గణేష్ ఉత్సవ కమిటీ, ఏబి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలకు హాజరుకావాలని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డికి గణేష్ ఉత్సవకమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. శనివారం స్థానిక హరినాధపురంలోని నారాయణ కళాశాలలో కమిటీ సభ్యులు వేమిరెడ్డిని కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం పూజా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఐదవ డివిజన్ అధ్యక్షుడు లెక్కల వెంక రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఎస్. కె కరిముల్లా, గౌతమ్, కళ్యాణ్ మూడో డివిజన్ నాయకులు అశోక్ చౌదరి మదన్, సునీల్, చిన్న, శ్రీను, సాయి, శ్రీధర్, బిజెపి జనసేన టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

పర్యావరణ పరిరక్షణకు, మానవ జీవన మనుగడ సంరక్షణ కు మట్టి వినా యక ప్రతిమలను పూ జించాలని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు పిలు పునిచ్చారు.శనివారం సాయంత్రం నాయుడు వలస గ్రామ సచివాల యం వద్ద బొబ్బిలి రోట రీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచి త వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా 300 మట్టి వినా యక విగ్రహాలను విద్యా ర్థులకు,గ్రామస్థులకు సచివాలయ సిబ్బంది రామకృష్ణ ,రాజేష్,గ్రా మ పెద్ద రవిశంకర్ లు పంపిణీ చేశారు.ఈ సం దర్భంగా జె సి రాజు మా ట్లాడుతు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో కూడిన రంగుల విగ్రహా లు వాడటం వల్ల నీరు క లుషితమై నీటిలో ఉన్న ప్రాణులు,పశువులు వా టిని వినియోగించే ప్రజ లు అనారోగ్యం పాలవు తున్నారని అన్నారు. నీటిలో కరిగిపోయే హాని చేయని,పర్యావరణ హి తమైన మట్టి వినాయక



విగ్రహాలను పూజించాల ని తెలియజేశారు.ఈ కా ర్యక్రమంలో విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు...

# ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి ఎల్లో సింగం ప్రతినిధి:**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు.ఇందులో భాగంగా సాయంత్రం 6 గంటల నుండి మేధిని పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ ఘట్టాలు నిర్వహించారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 24వ తేదీ యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, ఆగస్టు 25న పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26న యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితోపవిత్రోత్సవాలు ముగియనున్నాయి .ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు





# ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో పర్యటించిన

## ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, :- ఎల్లో సింగం ప్రతినిధి:**
ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి మమేకమయ్యారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల యోగక్షేమాలను నేరుగా తెలుసుకోవడం నాకు ఎల్లప్పుడూ సంతోషాన్ని కలిగిస్తుంది అని మంత్రి పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి స్థానిక ప్రజలతో, నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. అనంతరం శ్రీశక్తి పథకం ద్వారా ప్రయాణిస్తున్న మహిళలు, పాఠశాల, కళాశాలల విద్యార్థినులతో మమేకమయ్యారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తమ జీవితాల్లో ఎలా మార్పు తెచ్చిందనే విషయాన్ని మహిళలు మంత్రి తో పంచుకున్నారు. శ్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించడం వల్ల మా జీవన విధానం చాలా సులభతరం అయింది. ఇది మా కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మా పిల్లల చదువుకు కూడా ఎంతో తోడ్పడుతోంది. ఈ సదుపాయం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు తమ చదువులో ఈ పథకం ఎంతగానో సహకరిస్తోందని పేర్కొన్నారు. తర్వాత మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుభ్రత మరియు శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా



మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ని అడిగి, శానిటేషన్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా? ఎలాంటి లోపాలు ఉన్నాయా? అని వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే వెంటనే సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండలం అధ్యక్షులు చంద్ర, జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, పోతుకుంట రాజు, గంగాధర, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్ గౌడ్, చిన్న లింగమయ్య, చిట్టా రమణ, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం బహిరంగ సభను విజయవంతం చేయండి

### దాసరిపల్లి కల్పనా రెడ్డి పిలుపు




**ములకలచెరువు :ఎల్లో సింగం ప్రతినిధి:**
కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన శ్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన సీఎంకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయి భారీ ఎత్తున మహిళల బహిరంగ సభకు ఏర్పాటు కు శ్రీకారం చుడుతున్నట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆరు మండలాల మహిళ నాయకురాళ్లతో సమావేశంలో చర్చించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు తోబాటు తంబళ్లపల్లె రైతాంగానికి హంద్రీనీవా, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి చేస్తున్న కృషికి నేడు రైతులతో పాటు మహిళలు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయనకు అండగా కూటమి ప్రభుత్వానికి తమ వంతు కృతజ్ఞతలు తెలియజేయడానికి భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి శ్రీకారం చుట్టామని నియోజకవర్గంలోని ప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కు చెందిన టిడిపి మహిళా నాయకురాలు సిద్ధమ్మ, పూల సుజాత, వనజమ్మ, మల్లికా బేగం, నగీన బేగం, అనిత మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఆగస్టు 23 :ఎల్లో సింగం ప్రతినిధి:**
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం స్థానిక తిరుపతి రూరల్, తిరుచానూరు పంచాయతీ దామినేడు లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి నెల ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్లాస్టిక్ నిర్మూలన, డ్రైనేజీ క్లీనింగ్ వంటి ప్రత్యేక థీమ్ లతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, వారి పిలుపు మేరకు ఈరోజు దామినేడు లో స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైనటువంటి దీంతో జిల్లా వ్యాప్తంగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను అన్ని పంచాయతీలు, వార్డులలో కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చెత్త అన్నది పెద్ద సమస్యగా మారిపోయిందని, ప్రజలు అవగాహన కలిగి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ప్రజలు అవగాహన కలిగి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు



కూడా తమ ఇంటిలోని కిచెన్ రూమ్ లోనే చెత్త, ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ను వేరుగా చేర్చి మున్సిపాలిటీ వాళ్ళకి అందజేయాలని తెలిపారు. మీ పరిసరాల్లోని చెత్తనంతా ఒకే చోట వేయడం వలన పెద్ద మొత్తంలో చెత్త పేరుకుపోయి చుట్టుపక్కల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెత్తను వేరు చేసుకుని చుట్టుపక్కల కూడా చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని అప్పుడే ఊరు కూడా బాగుంటుందని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారిని మాట్లాడుతూ.. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల ప్రత్యేకమైన థీమ్ తో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతము వర్షాకాలం కావడం వలన ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు దామినేడు గ్రామంలోనీ మురుగు నీటి కాలువలను, నీటి తొట్టెలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎప్పటికప్పుడు నీటి తొట్టెలను, కాలువలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతర%శీ% పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్త తీసుకొని సరుకులు ఇచ్చే స్వచ్ఛ రథం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దామనేడు లోని ప్రజలు వారు కలెక్ట్ చేసిన చెత్తను స్వచ్ఛ రథంకు ఇవ్వడం జరిగింది ఆ చెత్తను కేజీ ప్రకారం తీసుకొని వారికి కావాల్సిన నిత్యాసర సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ వర్మీ కంపోస్ట్ ఎరువును గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మనీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో హై స్కూల్ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**మార్కాపురం పట్టణం, ఆగస్టు 23:ఎల్లో సింగం ప్రతినిధి:**
మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణములు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. “ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యారంగంలో ముందుకు రావడానికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందని, సమాన అవకాశం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమైనవి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు “ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యారంగంలో ముందుకు రావడానికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందని, సమాన అవకాశం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమైనవి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శోభాయాత్రలో పాల్గొన్నా

## డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**ఉమ్మడి కర్నూలు జిల్లా**
**ప్యాపిలి ఆగస్టు 23 ఎల్లో సింగం**
ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకను అలంకరించారు. ఈ కార్యక్రమంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గారు పాల్గొని భక్తుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జీవితం సత్యం, ధర్మం, న్యాయం, భక్తి మార్గాలకు ప్రతీక. నేటి తరాలకు ఆయన బోధనలు స్ఫూర్తిదాయకం కావాలి అని సుజాతమ్మ పేర్కొన్నారు. శోభాయాత్రలో స్థానిక మహిళలు, యువతులు ఆనందోత్సాహాలతో కోలాటం ఆడి వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచారు. గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, శ్రీకృష్ణ భజనలతో గాలిని గోపాలుని జయజయధ్వనులతో మార్మోగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సాంస్కృతిక బృందాలు భక్తి గీతాలు ఆలపించగా, పిల్లలు శ్రీకృష్ణుడి వేషధారణలో కనిపించి భక్తుల్ని ఆకట్టుకున్నారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో మరువ వంకలో చురుగ్గా పూడిక తీత పనులు

నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మరువ వంక, నడిమి వంకలో పూడిక లేకుండా చూడాలని ఆదేశించారు. మరువ వంకలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, పూడిక ఎక్కువగా ఉండటంపై స్పందించారు. ముందు జాగ్రత్త చర్యలుగా పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రస్తుతం మరువ వంకలో పూడిక తీత పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మురుగునీటితో పాటు వర్షపు నీరు పెద్ద ఎత్తున వచ్చినా ప్రవాహానికి ఇబ్బంది లేకుండా పనులు చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి అధికారుల ద్వారా పర్యవేక్షిస్తున్నారు..







## ఎం.జే.పి.ఏ.పి.పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన

### డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**ఉమ్మడి కర్నూలు జిల్లా**
**డోన్ ఆగస్టు 23 ఎల్లో సింగం**
డోన్ పట్టణంలోని ఎం.జే.పి.ఏ.పి. పాఠశాలను డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఈ రోజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల చదువు, వసతి, భోజనం తదితర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు మరింత మెరుగైన భవిష్యత్తు సాధించేందుకు కృషి చేయాలని కోట్ల సుజాతమ్మ ప్రోత్సహించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో పాటు కష్టపడి చదువుకోవడం ద్వారానే విజయాలు



సాధ్యమవుతాయని విద్యార్థులకు స్పష్టం చేశారు.


## రాజ్యాంగం పరిరక్షణకై సూళ్లూరుపేటలో ర్యాలీ



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం**
శనివారం మాలమహానాడు ఆధ్వర్యం.లో.సామాజిక న్యాయం సాధనలో రిజర్వేషన్లు కీలకమని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ చెరిపేయరాదని స్పష్టం చేస్తూ సూళ్లూరుపేటలో శనివారం మాల మహానాడు రాష్ట్ర నాయకులు తిరిమెర్ల అశోక్ బాబు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పుర వీధులలో గొప్ప ఊరేగింపు నిర్వహించి బజారు పుర వీధులలో నుండి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించారు అనంతరం బస్టాండ్ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగి రాజ్యంగా నిర్మాత దళితులు ముద్దుబిడ్డ అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది అనంతరం ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యువకుడు అంబేద్కర్ ఆలోచనలను తమ జీవన విధానంలో ఆచరించాలి. డీఎస్సీ లో, గురుకుల పాఠశాలల్లో రిజర్వేషన్( మాల కులాన్ని) అమలు తప్పనిసరిగా కొనసాగాలి. రిజర్వేషన్ వ్యవస్థ కేవలం హక్కు మాత్రమే కాదు, అది వెనుకబడిన తరగతుల భవిష్యత్‌కు అస్త్రం" అని గుర్తుచేశారు.

## సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి అత్యంత బాధాకరం

**అగ్రనేత సురవరం మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**



**పుట్టపర్తి ఎల్లో సింగం**
సిపిఐ అగ్ర నాయకులు మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం అత్యంత బాధాకరమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి గారి మృతి పై ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారు సంతాపం తెలిపారు. విద్యార్థి నాయకుడి నుంచి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,పార్లమెంట్ సభ్యునిగా ఆయన ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణాత్మక అభివృద్ధికి ఆయన సేవలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఆయన జీవితామంతా ప్రజా ఉద్యమానికే పాటుపడ్డారని ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని వారు కొనియాడారు.

## 31న ప్రజా సంకల్ప వేదిక ఉత్తరాంధ్ర జిల్లాల మహాసభలు...




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**
ఈ నెల 31 న విశాఖ జిల్లా పరిషత్ కార్యాల యంలో ప్రజా సంకల్ప వేదిక ఉత్తరాంధ్ర జిల్లాల మహాసభలు నిర్వహిస్తు న్నట్లు విజయనగరం జిల్లా ప్రజా సంకల్ప వేది క ఇన్ ఛార్జ్ మరియు మానవ హక్కుల అధ్య క్షురాలు గోనా మానస తెలిపారు. శనివారం జిల్లా హ్యూమన్ రైట్స్ విభాగం సభ్యులతో కలి సి విలేకరుల సమావేశా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సం కల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగు తుందని అన్నారు. కావు న ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ప్రజా సంకల్ప వేదికకు సంబంధించి అన్ని విభా గాల సభ్యులు ఈ సమా వేశానికి హాజరై,సమిష్టి గా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజా సంకల్ప వేదిక ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ప్రజా సంకల్ప వేదికకు సంబంధించి అన్ని విభా గాల సభ్యులు ఈ సమా వేశానికి హాజరై,సమిష్టి గా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజా సంకల్ప వేదిక ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంకల్ప వేదిక సభ్యులు పాల్గొన్నారు...

# ఆంధ్రుల ఆవేశం, ఆత్మ విశ్వాసానికి ప్రతీక ప్రకాశం పంతులు

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"
- విజయవాడలో ప్రకాశం పంతులు 154వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధులు



విజయవాడ ఎల్లో సింగం న్యూస్

ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, భారత స్వాంతత్ర్య సమర యోధుడు, సుప్రసిద్ధ జాతీయ ప్రజా నాయకుడు, ప్రకాశం బ్యారేజి నిర్మాణకర్త, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి 154వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వున్న టంగుటూరి ప్రకాశం విగ్రహానికి రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కటారు కోటేశ్వరరావు, జల వనరుల శాఖ ప్రకాశం బ్యారేజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్. అజయ్ బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.రాజేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇదే విషయమై ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగువారిని వేరుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి ఆద్యుడయ్యారని, స్వాతంత్ర్యానికి ముందు సైమన్ కమిషన్ మద్రాస్ వచ్చినపుడు తమిళు లు గజగజ వణికిపోతుంటే లక్షలాది మందికి ధైర్యం చెప్పి సైమన్ గోబ్యాక్ అని గర్జించారని, అప్పుడే పోలీసులు ప్రకాశం గుండెలపైకి తుపాకి పెట్టి కాల్చటానికి ప్రయత్నించగా.. తూటాకు తన గుండెను చూపించిన ధీశాలిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ విడిపోయినపుడు తొలి ముఖ్యమంత్రిగా 13 నెలలు అతి తక్కువ సమయం పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి హోదాలో 1954 ఫిబ్రవరి 13 న ప్రకాశం బ్యారేజి నిర్మాణానికి ప్రకాశం పంతులు శంఖుస్థాపన చేశారని, 14 నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టి రికార్డు స్థాపించారన్నారు. ప్రస్తుతం కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో ఏటా మాగాణి సాగు చేసేందుకు ప్రకాశం బ్యారేజి వరదాయినిగా మారిందన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2014-2019 మధ్యలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం బ్యారేజినుంచి వృథాగా సముద్రంలోకి పోతున్న జలాలను సద్వినియోగం చేసుకోవలనే సదుద్దేశంతో ప్రకాశం బ్యారేజికి ఎగువన వైకుంఠపురం దగ్గర దిగువన 5 టి.ఎం.సి.లతో, చోడవరం దగ్గర 2 టి.ఎం.సి. లతో బ్యారేజిలు నిర్మాణానికి ప్రతిపాదన చేశారని గత వై.సి.పి. ప్రభుత్వం 2019-2024 లో వీటిని గాలికి వదిలేసిందని, ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో ఇవి పూర్వవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల సమాఖ్య ప్రతినిధులు కొల్లి శ్రీనివాసరెడ్డి, పామర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ తుపాకీలకు గుండె చూపిన ధీరుడు ప్రకాశం పంతులు



అవనిగడ్డ: ఆగస్టు: 23: ఎల్లో సింగం న్యూస్

బ్రిటిష్ తుపాకీలకు గుండె చూపిన ధీరుడు ప్రకాశం పంతులు అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రకాశం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ రాజనాల వీరబాబు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, నాయకులు ఘంటసాల కన్నయ్య, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), కొట్టే విజయ్, షేక్ మొగల్ మురాద్ బేగ్, మేగావత్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేసిన గౌతమ్ , భరత్

రక్తదానం చేయండి మరి కొందరికి జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి





మచిలీపట్నం: ఆగస్టు 23: ఎల్లో సింగం న్యూస్

మచిలీపట్నం ప్రైవేట్ హాస్పటల్ నందు ఆపరేషన్ నిమిత్తం బందెల యేసు (పెడన గ్రామం ) %ూదీ%పాజిటివ్ రక్త%శీ% అవసరం కాగా రెండు యూనిట్లు.. గౌతమ్ %డ% భరత్ సంప్రదించగా రక్తదాత తమ్ముళ్లు సమాచార%శీ% ఇవ్వగా ఏ%శీ%తో బిజీ గా ఉన్న చల్లపల్లి నుండి మచిలీపట్నం వెంటనే స్పందించి ఎండా తీవ్రతను లెక్కచేయకుండా! గౌతమ్ 3వ సారి భరత్ మొదటిసారి రక్త%శీ% ఇవ్వడానికి వెనకడుగు వెయ్యని రక్త దాతలు వెంటనే బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్త%శీ% దానం చేశారు సకాలంలో స్పందించిన రక్తదాతకు పేషెంట్ బంధువులు మన అవనిగడ్డ గ్రూప్ తరపున ధన్యవాదములు. రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి..

## శ్రీ వెంకటేశ్వర ఆవిర్నేని తారక బ్రహ్మం, దోనవల్లి పుష్పావతి

### అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ





హనుమాన్ జంక్షన్ ఎల్లో సింగం న్యూస్

హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నేడు శ్రీ వెంకటేశ్వర ఆవిర్నేని తారక బ్రహ్మం , దోనవల్లి పుష్పావతి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్,శ్రీ వెంకటేశ్వర ఆవిర్నేని తారక బ్రహ్మం,దోనవల్లి పుష్పావతి అన్నదాన ట్రస్ట్, ట్రస్టీ సెక్రటరీ నందిగం వెంకటేశ్వరరావుూరక బ్రహ్మం,దోనవల్లి పుష్పావతి అన్నదాన ట్రస్ట్, ట్రస్టీ సెక్రటరీ నందిగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేస్తున్నామని ఇప్పటివరకు 90 వేల మందికి అన్న ప్రసాదం వితరణ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వేగుంట రామారావు మాట్లాడుతూ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మన వెంకటేశ్వర స్వామి అని ఇక్కడ సత్యాన్ని మాత్రమే పలకాలని, అన్నారు మండలంలో హిందూ ధర్మ పరిరక్షణకు, పలు దేవాలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తూ పలువురికి స్ఫూర్తినిస్తున్న యలమంచిలి శ్రీరామచంద్రమూర్తికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొంది శరత్, గుమ్మడి శేషగిరిరావు, అధికారి ప్రసాద్, పరుచూరి రామకృష్ణ, పాలడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సూళ్లూరుపేట పురపాలక సంఘంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ ఆగస్టు ఇరవై మూడు




శనివారం సూళ్లూరుపేట పురపాలక సంఘంలోస్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వర్షాకాలం పరిశు భ్రత అనే కార్యక్రము నిర్వహించడం జరిగింది. సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో గల అన్ని వార్డులలో గల మురికి కాలువలు యందు ఆయిల్ బాల్స్ వేసి మలాథియన్ స్ప్రేయింగ్ చేయించుట జరిగినది. పట్టణ వీధుల యందు వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగముగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, షార్ రోడ్డు సూళ్లూరుపేట నందు విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు మరియు సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె.చిన్నయ్య సదరు కార్యక్రమమును ఉద్దేశించి సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె.చిన్నయ్య సదరు కార్యక్రమమును ఉద్దేశించివర్షాకాలం నందు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, వార్డు ఎన్విరాన్మెంట్ అండ్ శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు మరియు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిదాన్నీ ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎందుకు ఆపాదిస్తారు

- సాక్షి పత్రికలో వచ్చిన కథనాలపై రామగిరి టీడీపీ నాయకుల ఆగ్రహం
- మీరు చేసిన దౌర్జన్యాలు, అక్రమాల నుంచి కాపాడటమే తప్పా
- అధికారం అండగా ఉందని ఐదేళ్ల పాటు రెచ్చిపోయారు
- ఇప్పుడు అసలైన బాధితులకు న్యాయం జరగుతోందన్న నేతలు

ఐదేళ్ల పాటు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అండ చూసుకుని గ్రామాల్లో కొందరు చేసిన దౌర్జన్యాలు, అక్రమాల నుంచి కాపడటమే తప్పా అంటూ రామగిరి మండల టీడీపీ నాయకులు ప్రశ్నించారు. గత రెండు మూడు రోజులుగా సాక్షి పత్రికలో వచ్చిన కథనాలపై రామగిరిలో మండల టీడీపీ కన్వీనర్ సుధాకర్, చిత్తరంజన్,, ముత్యాలు, కట్టుబడి రామాంజనేయులు, హనుమంతు, లింగన్న తదితరులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ ఏం జరిగినా అందులో వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆపాదించడం ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో అన్నదమ్ములు గొడవపడ్డా.. దాయాదుల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నా.. చివరకు పొలం పంచాయతీలు ఉన్నా.. అవన్నీ సునీతమ్మకే ఆపాదిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు పంచాయతీలో నాగేంద్ర, వెంకటేష్ ల మధ్య చాలా ఏళ్ల క్రితం పేరూరు పంచాయతీలో నాగేంద్ర, వెంకటేష్ ల మధ్య చాలా ఏళ్ల క్రితం నుంచి ఇంటి వివాదం ఉందన్నారు. వారిద్దరు అన్నదమ్ములని.. ఇంటి విషయంలో గొడవ పడి కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అయితే ఇక్కడ ఇంటిపై దాడి జరిగితే పరిటాల సునీత చేయించారని చెప్పడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రామగిరి మండలం మాదాపురంలో వైసీపీ కార్యకర్తల పొలాలను దున్నేశారంటూ ఇష్టమొచ్చినట్టు ఆరోపించారన్నారు. అసలు ఇందులో పొలం వివాదం ఉందని.. కొందరు వ్యక్తులు గతంలో అధికారం ఉందని పక్కపొలాల్లో వచ్చి దౌర్జన్యం చేసి ఆక్రమించారన్నారు. ఇప్పుడు అధికారుల చొరవతో చేసిన తప్పులను సరిదిద్దుతుంటే.. వైసీపీ నాయకులకు గిట్టడం లేదన్నారు. వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నట్టుగా ఏ ఒక్క విషయంలోనైనా నిజం ఉందంటే.. మేము చర్చకు సిద్ధమని



సవాల్ విసిరారు. గ్రామాల్లో అన్నదమ్ములు, లేదా ఇతర చిన్న చిన్న విషయాల్లో జరుగుతున్న తగాదాలను ఎమ్మెల్యే సునీతకు ఆపాదించడం సరైంది కాదన్నారు. ఐదేళ్లలో చాలా గ్రామాల్లో ప్రశాంత వాతావరణమే లేదన్నారు. ఏడాది కాలంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా దౌర్జన్యాలు లేవని.. ఎవరైనా భూములు కొనచ్చు, అమ్ముకోవచ్చన్నారు. గతంలో తోపు సోదరులకు కప్పం కట్టే పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఇప్పటికైనా సాక్షి పత్రిక కాస్తైనా విలువలతో వ్యవహరించాలని టీడీపీ నాయకులు సూచించారు...

## "యూనివర్శిటీ పేపర్ లీక్" చిత్రాన్ని స్వయంగా టిక్కెట్ తీసుకొని వీక్షించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: విలక్షణ నటుడు, మనందరికీ తెలిసిన వ్యక్తి ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి నమ్మిన సిద్ధాంతాలనే ప్రజలకు సినిమాల రూపంలో తెలియజేస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. విలక్షణ నటుడు ఆర్. నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో నటించిన యూనివర్శిటీ పేపర్ లీక్ సినిమాను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్వయంగా బుకింగ్ లోకి వెళ్లి తమతోపాటు తనతో వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తన సొంత ఖర్చులతో టిక్కెట్లు తీసుకొని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్.నారాయణమూర్తి సమాజానికి ఏదో ఒక మెసేజ్ ఇచ్చేందుకే వివిధ రకాల కోణాల్లో విభిన్నమైన కథలతో వివిధ రకాల కోణాల్లో విభిన్నమైన కథలతో సినిమాలు తీస్తున్నారన్నారు. సినీరంగం ద్వారా



తను నమ్మిన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. నారాయణమూర్తి తీసిన సినిమాలను తాను చిన్నప్పటి నుంచి చూస్తూ ఉన్నానని, ఒరేయ్ రిక్షా, ఎర్రసైన్యం వంటి తదితర చిత్రాలు నన్ను ఎంతో ఆకట్టుకున్న అన్నారు. ఇటీవల ఆర్.నారాయణమూర్తి పార్వతీపురం వచ్చిన సందర్భంగా తనను కలిసి సినిమాకు సంబంధించిన అనేక విషయాలు చర్చించడం జరిగిందన్నారు. యూనివర్సిటీలో జరుగుతున్న దోపిడీలు, ప్రస్తుత సమాజంలో ఉన్న మన గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న భాష సంస్కృతిని తెలియజేసే విధంగా ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా సూచించిందని అన్నారు. పార్టీకి అతీతంగా ఆయనపై ఉన్న అభిమానంతో ఈ సినిమాను నేను వీక్షించానని, ప్రతి ఒక్కరు ఈ సినిమాను ఆదరించాలని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, రౌతు వేణుగోపాల్ నాయుడు,బోను చంద్రమౌళి, గుండ్రెడ్డి రవికుమార్, టిడిపి కౌన్సిల్ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరంట్లలో స్వర్ణ ఆంధ్రు స్వచ్ఛ ఆంధ్ర

- పరిసరాల పరిశుభ్రత పై జాగ్రత్తలు పాటించండి
- జిల్లా పంచాయతీ అధికారిని సమత






గోరంట్ల, :ఎల్లో సింగం ప్రతినిధి: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాధించాలంటే ప్రతి ఒక్కరూ అందులో భాగస్వామ్యం కావాలని అప్పుడే ఆ లక్ష్యం సాధించగలమని, స్వచ్ఛత మన చేతిలోనే ఉందని శ్రీ సత్య సాయి జిల్లా పంచాయతీ అధికారి సమత పిలుపునిచ్చారు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల కేంద్రంలో శనివారం ఉదయం ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు,గోరంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల ఇన్చార్జి డిపిఓ సమత ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రు- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్, తాసిల్దార్ మారుతి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్, ఈఓఆర్డి దేవదానం, మేజర్ పంచాయితీ ఈవో సుబ్రహ్మణ్యం, సంజయ్ కుమార్ నాయక్,మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, ఆగిసం నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ చాంద్ బాషా, మల్లికార్జున,ల ఆధ్వర్యంలో స్వచ్ఛత భారత్ కార్యక్రమాలు చేపట్టారు,ఈ సందర్భంగా బస్టాండ్ లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం సమీప ప్రాంతంలో ని మురికి నీటి నిలువలు గుర్తించి వాటిలో లార్వా అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు,ఈ కార్యక్రమంలో తిప్పరాసు పల్లి రాజా, నాగమణి, ప్రతాప్,భరత్, ఏఎన్ఎంలు శాంత కుమారి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ కు ఎంపికైన వారిని అభినందించిన శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిన పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన పోరెల్ల గోపీచంద్, చేపలమడుగు నవీన్, కోదాటి నాని, సూర్య రాజు లను ఈరోజు పెనుగంచిప్రోలు ఆర్కే ఫంక్షన్ హాల్‌లో శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారిని శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా, కృషి, క్రమశిక్షణ,




పట్టుదలతో ఏదైనా సాధ్యమేనని యువతకు ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, వేగినేటి గోపాలకృష్ణ, కర్ల వెంకటనారాయణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కాకాని బ్రహ్మం, చుంచు రమేష్, వెల్ది శ్రీనివాసరావు, కర్ల కోటేశ్వరి, మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య, బక్కయ్య) చెరుకూరు జనార్ధన్, కొత్తపల్లి సతీష్, గింజపల్లి గోపి, కొల్లిపాక బ్రహ్మం, ఐలపోగు వెంకటేశ్వరరావు, ముండ్లపాటి రాము, కంచేటి రమేష్, తాటిపూడి సత్యం, భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు

## గార్డ్స్ ఆధ్వర్యంలో 'టంగుటూరి' జయంతి



చిలకలూరిపేట ఎల్లో సింగం ప్రతినిధి: చిలకలూరిపేట పట్టణంలోని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, టంగుటూరు ప్రకాశం తొలి ముఖ్యమంత్ర టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. గార్డ్స్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాయుడు వాసు పాల్గొని మాట్లాడారు. ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు వివరించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు స్వయం కృషితో చదువుకుని న్యాయవాది వృత్తి చేపట్టారన్నారు. ఆ వృత్తిలో సంపాదించినదంతా స్వతంత్ర ఉద్యమంలో సర్వం పోగొట్టుకుని, అత్యంత దయనీయంగా చనిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు వడ్లనా సతీష్ చంద్ర, దాసరి మనోజ్ కుమార్, బెజ్జం రవి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, మాజీ వడ్డెర వెల్ఫేర్ కమిటీ సభ్యులు గుంజి వీరాంజనేయులు, షేక్ లాలూ దాదా సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు సిద్ధాంతి కరిముల్లా, ఆర్య వైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణ మూర్తి బత్తుల విక్రమ్, కురిచేటి వీర బ్రహ్మం, అన్నలదాసు బుల్లి,తదితరులున్నారు.

# విపిఆర్ వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

- ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ
- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి



కోవూరు ఎల్లో సింగం

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అందుకే విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమం కింద ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. శనివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో మండల యువతకు 35 క్రికెట్, 35 వాలీబాల్ కిట్లను యువతకు స్థానిక నాయకుల చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. క్రీడల్లో యువత రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఏకొళ్లు పవన్ రెడ్డి, రావిళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రద్దుచేసిన వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

## జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసినాగరాజులి డిమాండ్




తిరుపతి ఆగస్టు 23/ఎల్లో సింగం

తిరుపతి జిల్లాలో రద్దుచేసి వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాంచాలని నేడు యశోదానగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జనార్ధన్ అధ్యక్షతన జరిగిన జిల్లవిస్తుత స్తాయి సమావేశంలో సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు.గతంలో డాక్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా వికలాంగులకు పింఛన్లు మంజూరు చేశారని అన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం జిల్లాలో ముప్పై వేలు వికలాంగుల పింఛన్లు రద్దుచేయడాన్ని సీపీఎం ఖండిస్తుందని అన్నారు.ఉన్నపళంగా పింఛన్లు రద్దుచేయడం వల్ల వారి కుటుంబాలును వీధుల పాలుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రద్దు చేసిన పింఛన్లు పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 25 తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళన సి. పి.ఎం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో ఇళ్ల స్థలాలు,పట్టాలు,జగనన్న ఇళ్లు,శెట్టిపల్లి ఇళ్ల స్థలాలు సమస్యలపై,స్కూల్ విలీనంపై తదితర సమస్యలపై పోరాటాలు చేపడతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.పుల్లయ్య, డి.జనార్ధన్,జిల్లా కమిటీ సభ్యులు కే.వేణు, ఎన్.మాధవ్,ఎస్.జయచంద్ర,పి.సాయి లక్ష్మి,ఆర్ .లక్ష్మి,వెంకటేష్,రవి తదితరులు పాల్గొన్నారువందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

# పరిశుభ్రత తోనే ఆరోగ్యం...ఎంపీడీవో సన్యాసి రావు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రత తోనే ఆరోగ్యం అని రామభద్రపురం మండల అభివృద్ధి అధికారి సన్యాసిరావు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నాయుడువలస గ్రామం లో స్వచ్ఛంధ్ర కార్యక్రమా న్ని పంచాయతీ కార్యద ర్శి రామరాజు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థు లు,గ్రామ ప్రజలతో ప్రతి జ్ఞ చేయించారు.గ్రామం లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛంధ్ర పై అవగాహన కల్పించి, మొక్కలను నాటారు.ఈ సందర్భం గా ఎంపీడీవో మాట్లాడు తూ గ్రామాన్ని స్వచ్ఛ నాయుడువలస గా తీర్చిదిద్దాల్సిన అవస రం గ్రామంలో ఉన్న ప్రతి వారిపై ఉందని అన్నారు,ఇళ్లు మురుగు కాల్వలు, రోడ్లు పాఠశా ల పరిసరాలు పరిశుభ్ర తతో ఉండాలన్నారు. ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు జె సి రాజు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది జీవన విధానంగా అలవాటు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజ నల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని అ న్నారు.కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగా లన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ ఎం రెడ్డి వేణు, పంచాయతీ సిబ్బంది రామకృష్ణ,మా లతి,రాజేష్,ఉపాధ్యా యులు కృష్ణం నాయు డు, జగదీశ్వరి,ఎన్ వి రమణ విద్యార్థులు, గ్రా మ ప్రజలు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించిన చైర్మన్



నందిగామ పట్టణం : ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ , స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య గారి ఆదేశానుసారం దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ , వారు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారివారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. .ఈ కార్యక్రమంలో , మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# డాక్టర్ అరుణ్ డెంటల్ కేర్ వారిచే ఉచిత దంత శిబిరం..





కుప్పం ఆగస్టు 23/(ఏ ల్లో సింగం)

కుప్పం డాక్టర్ అరుణ్ డెంటల్ కేర్ వారిచే కుప్పం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు ఉచిత దంత వైద్య శిబిరం దిగ్విజయంగా జరిగింది. ఈ శిభిరానికి సుమారుగా 300 మందికి పైగా విద్యార్థులు హాజరు అయ్యారు. వారికి ఉచిత దంత చికిత్సకచేయడం జరిగింది . డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ దంత సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. దంత సమస్యలు ఆరంభంలో ఉండేటప్పుడే వైద్యున్ని సంప్రదించి తగిన చికిత్స చేసుకోవాలని తెలియజేశారు. దంతాలు శుభ్రంగా ఉంచుకోవడంలో మెళుకువలు సలహాలు తెలియజేశారు . దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి పోషక ఆహారాలను తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్, శివ సాయి మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ఉపాధ్యాయులు, డాక్టర్ జగన్నాథరావు మరియు ప్రవీణ్ కుమార్, రామకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 24 న జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ సెలెక్షన్స్



కుప్పం నియోజకవర్గం ఆగస్టు 23/ (ఏ ల్లో సింగం)

ఈ నెల 24-8-2025 రోజున (ఆగస్టు) జూనియర్స్ విభాగంలో బాలుర మరియు బాలికల చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు రామకుప్పం లోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఉంటాయి. క్రీడా నైపుణ్యం కనపరిచిన మీ విద్యా సంస్థ లోని క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపీక చేసి సెప్టెంబర్ మొదటి వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపడం జరుగుతుంది. ప్లేయర్ కట్ ఆఫ్ తేదీ:- 01- 04-2006 అని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ మరియు ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ తెలిపారు. కావున మీ విద్యాసంస్థ లోనీ క్రీడాకారులను సిద్ధం చేసుకోండి .ఇతర వివరములకుపి. టి. వేణుగోపాల్ ( 63018 31236) ఆర్గనైజింగ్ సెక్రెటరీ. షూటింగ్ బాల్ అసోసియేషన్ చిత్తూరు.

# సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాజీ పార్ల మెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అకాల మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ బొబ్బిలి పట్టణంలో ఉన్న జెండా మహల్ జంక్షన్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమా లలు వేసి విప్లవ జోహా ర్లు అర్పించారు. భారత కమ్యూనిస్టు పార్టీ తర పున భూమి భుక్తి విము క్తి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబి స్తున్న ప్రజా కార్మిక రైతు ఉద్యోగ వ్యతిరేక విధా నాల పైన అలుపెరగని ప్రజా పోరాటాలు చేసిన ఘనత కామ్రేడ్ సురావ రం సుధాకర్ రెడ్డి కే దక్కిందన్నారు.ఈ కార్య క్రమంలో భారత కమ్యూ నిస్టు పార్టీ సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి పోలీ సు వెంకట సత్యనారా యణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షు డు తమటాల అప్పల నాయుడు, కార్యదర్శి రాయితీ సత్యం తదిత రులు పాల్గొన్నారు..

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in